లక్ష్మీ బరాజ్ కు 82,330 క్యూసెక్కుల వరద

మహాదేవపూర్, అక్టోబర్ 7: కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలో లక్ష్మీ (మేడిగడ్డ)బరాజ్‌కు వరద ప్రవాహం కొనసాగుతోంది. సోమవారం ఇన్ ఫ్లో 82,330 క్యూసెక్కులు రాగా, బరాజ్ మొత్తం 85 గేట్లు ఎత్తి అంతే మొత్తంలో నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుత వరద ప్రవాహం రివర్ బెడ్ నుంచి సముద్రమట్టానికి 89.90 మీటర్ల ఎత్తులో ఉంది. వరద ప్రవాహం మరింత తగ్గే అవకాశం ఉందని భారీ నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు.

'రుణాల కోసం రైతుల ఇబ్బందులు'

ఏటూరునాగారం, అక్టోబర్ 7 : బ్యాంకుల్లో సకాలంలో రుణాలు అందించకపోవడంతో రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తుడుందెబ్బ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎట్టి ప్రకాశ్ తెలిపారు. 45 రోజులుగా కొండాయి, దొడ్ల, మల్యాల, శివ్వాపూర్, షాపల్లి, గోగుపల్లి, వెంకటాపురం గ్రామాలకు చెందిన గిరిజన, గిరిజనేతర రైతులు రుణాల కోసం బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారని పేర్కొన్నారు. బ్యాంకు అధికారులు సెలవులు పెట్టడం, రైతులను పట్టించుకోకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. మేనేజర్, ఫీల్డ్ ఆఫీసర్ బ్యాంకులో ఏకకాలంలో లేకపోవడం వల్ల బ్యాంకుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. పత్తి, మిర్చి, వేరుశనగ వేసుకునే రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున బ్యాంకు అధికారులు వెంటనే చొరవ చూపి రుణాలు మంజూరు చేయాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత

పలిమెల, అక్టోబర్ 7 : మండలంలోని ముకునూరుకు చెందిన తిప్పనపల్లి సాగర్ వారం రోజుల క్రితం తన సెల్‌ఫోన్ పని ప్రదేశంలో పోగొట్టుకున్నాడు. ఎంత వెతికినా దొరకకపోవడంతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి ఎస్సై చేతుల మీదుగా సోమవారం బాధితుడికి అప్పగించారు. కానిస్టేబుల్ సంతోష్ పాల్గొన్నారు.

కరాటే అభివృద్ధికి కృషి చేయాలి

ఏటూరునాగారం,అక్టోబర్ 7 : కరాటే అభివృద్ధికి ప్రతి మాస్టర్ కృషి చేయాలని, ఉత్తమ క్రీడాకారులను తయారు చేయాలని పునాకోసి షోటో కాన్ స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ సంస్థ అధ్యక్షుడు అబ్బు కోరారు. సోమవారం మండలకేంద్రంలో అసోసియేషన్ రాష్ట్రస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన శిక్షణ ఇచ్చి విద్యార్థులను కరాటే రంగంలో తీర్చిదిద్దాలన్నారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన డిఫెన్స్ ప్రోగ్రాంను మాస్టర్లు విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ములుగు జిల్లా అధ్యక్షుడు అయూబ్‌ఖాన్, కబ్బాక జగదీశ్వర్, ఖాజా పాషా, వివిధ ప్రాంతాల కరాటే మాస్టర్లు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

HOUSE FOR SALE

★కాకతీయ యూనివర్సిటీ దగ్గర్లో, Reliance Smart Pointకి సమీపంలో నెలకు 25K Rents వచ్చే North East Facingలో గల G+1 ఇల్లు (221 Sq.yds) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 8639002604.
NTW-326343

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

రుణమాఫీపై సలహాలకు హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేయాలి

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 7 : రుణమాఫీ ప్రక్రియపై రైతులకు సలహాలు సూచనలు ఇచ్చేందుకు జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం, అలాగే భూపాలపల్లి, మహదేవపూర్ కార్యాలయాలల్లో హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ రాహుల్ శర్మ డీఏవోను ఆదేశించారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయంలో వ్యవసాయ అధికారులతో రుణమాఫీ ప్రక్రియపై కలెక్టర్ సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రుణమాఫీపై రైతుల నుంచి దరఖాస్తులు వస్తున్నాయని, వారి సమస్యలు నివృత్తి చేసేందుకు హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కార్యాలయ పనివేళలు, లేదా కలెక్టరేట్‌లోని ఎఫ్ 26 కార్యాలయం, డీఏవో విజయభాస్కర్ 7288894787, సహాయ వ్యవసాయ సంచాలకుడు జే బాబు 7288894710, భూపాలపల్లి సహాయ వ్యవసాయ సంచాలకుడు రమేశ్ 7288894771, మహదేవపూర్ వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీపాల్ 7288894760 నంబర్లకు ఫోన్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. ఫిర్యాదులపై అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.

డీఎస్సీ అభ్యర్థుల తరలింపునకు ఏర్పాట్లు చేయాలి

ఎల్బీ స్టేడియంలో 9న డీఎస్సీ అభ్యర్థులకు సీఎం రేవంత్‌రెడ్డి నియామక పత్రాలు అందజేయనున్న నేపథ్యంలో జిల్లా నుంచి ఎంపికైన వారిని తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులను కలెక్టర్ రాహుల్‌శర్మ ఆదేశించారు. జిల్లా నుంచి 220 మంది అభ్యర్థులు డీఎస్సీకి ఎంపికయ్యారని, వారిని హైదరాబాద్ తరలించేందుకు ఐదు బస్సులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి బస్సుకు లైజన్ అధికారులుగా

భూపాలపల్లి రూరల్ : వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ రాహుల్‌శర్మ

ఎంఈవో, పోలీస్ కానిస్టేబుల్‌ను పంపాలని సూచించారు. బస్సులకు సీరియల్ నంబర్ కేటాయించి ఉపాధ్యాయులకు ఆ నంబర్లను తెలియజేయాలని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఈవో రాజేందర్, డీఆర్డీవో అవినాశ్, ఆర్డీవో మంగీలాల్, కలెక్టరేట్ ఏవో ఖాజా పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణిలో అందజేసిన ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణిలో 44 దరఖాస్తులు వచ్చాయని, ఇప్పటి వరకు 383 దరఖాస్తులు రాగా 205 పరిష్కరించామని, 183 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు. వచ్చే వారం తహసీల్దార్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు ఇప్పటి వరకు పరిష్కరించిన దరఖాస్తులు, పెండింగ్‌లపై నివేదికలు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు.

పీఏసీఎస్‌లో ఎరువుల అధిక ధరలపై ఫిర్యాదు

కాటారం : గారెపల్లి పీఏసీఎస్‌లో ఎరువుల అధిక ధరల విక్రయంపై విజిలెన్స్ విచారణ చేయాలని మండలకేంద్రానికి చెందిన రామిళ్ల రాజబాబు గ్రీవెన్స్‌లో కలెక్టర్ రాహుల్‌శర్మకు ఫిర్యాదు చేశారు. ప్రైవేట్ ఎరువుల దుకాణాలతో సమానంగా అధిక ధరలకు విక్రయిస్తూ రైతుల నుంచి అధికంగా డబ్బులు తీసుకుంటున్నారని ఆరోపించారు. అనధికారికంగా తీసుకుంటున్న డబ్బులు ఎవరికి చెందుతున్నాయో పూర్తిస్థాయిలో విజిలెన్స్ విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డీసీవో వాల్యానాయక్ పీఏసీఎస్ కార్యాలయాన్ని తనిఖీ చేసి రికార్డులు, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. పూర్తి స్థాయి నివేదికను కలెక్టర్‌కు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. అలాగే కాటారం సబ్ డివిజన్ పరిధిలోని మద్యం దుకాణాల్లో బీర్ల కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని, ఆ దుకాణా యజమానులపై చర్యలు తీసుకోవాలని కాటారానికి చెందిన రామిళ్ల రాజబాపు ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కాటారం, మహదేవపూర్, మల్హార్, పలిమెల, మహాముత్తారం మండలాల్లోని మద్యం వ్యాపారులు కేఎఫ్ బీర్లను బెల్టు షాపులకు ఒక్కో బీరుపై రూ.20 అదనంగా అమ్ముకుంటున్నారన్నారు. దీంతో బెల్టు షాపు నిర్వాహకులు ఒక్కో బీరుపై అదనంగా రూ.50 వరకు పెంచి విక్రయిస్తున్నారని తెలిపారు. ఈ విషయమై స్థానిక ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని, సదరు వైన్ షాపులపై చర్యలు తీసుకురావాలని కోరారు.

పోడు భూమిలో గుడిసెల కూల్చివేత

ఏటూరునాగారం, అక్టోబర్ 7 : మండలంలోని రొయ్యూరు, శంకరాజుపల్లి గ్రామాలకు చెందిన గిరిజనులు, గిరిజనేతరులు పోడు భూముల్లో వేసుకున్న గుడిసెలను అటవీశాఖ అధికారులు సోమవారం కూల్చివేశారు. శంకరాజుపల్లి గ్రామానికి చెందిన సుమారు వంద నుంచి 150 మంది గిరిజనులు చెల్పాక రూట్‌లో స్థలాలు ఆక్రమించుకుని గుడిసెలు వేసుకున్నారు. కాగా, సోమవారం సుమారు వంద మంది అటవీశాఖ సిబ్బంది జేసీబీలతో రంగంలోకి దిగి గుడిసెలను నేలమట్టం చేశారు. ఇదిలా ఉండగా రొయ్యూరు గ్రామానికి చెందిన గిరిజనేతరులు కూడా కొంత మంది సమీపంలో ఇటీవల గుడిసెలు వేసుకోగా వాటిని కూడా కూల్చివేశారు. ఇక్కడ ఏర్పాటు చేసుకున్న తుడుందెబ్బ గద్దెలను కూడా కూల్చివేశారని గిరిజనులు అవేదన వ్యక్తం చేశారు. గుడిసెలు కూల్చడం బాధాకరమని, తమకు ఇంటి స్థలాలు కేటాయించాలని గిరిజనులు నీలాద్రి, తదితరులు డిమాండ్ చేస్తున్నారు.

జేసీబీలతో గుడిసెలను కూల్చివేస్తున్న అటవీశాఖ అధికారులు

పుస్కుపల్లిలో కార్డన్ సెర్చ్

కాళేశ్వరం, అక్టోబర్ 7 : మహదేవపూర్ మండలం పుస్కుపల్లి గ్రామంలో సోమవారం ఉదయం కాళేశ్వరం ఎస్సై చక్రపాణి, మహదేవపూర్ ఎస్సై పవన్‌కుమార్ ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. గ్రామంలో ఇంటింటా క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. వచ్చి పోయే వాహనాలను తనిఖీ చేసి వాటి పత్రాలను పరిశీలించారు. నంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేశారు. అనంతరం గ్రామంలోని ప్రధాన కూడలి వద్ద గ్రామస్తులతో సమావేశమై మాట్లాడారు. గోదావరి తీర గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు ఇవ్వాలని కోరారు. గ్రామంలో ఎటువంటి సమస్యలున్నా తెలుపాలని సూచించారు. గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు ఎంతో ముఖ్యమో ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సివిల్ పోలీసులు, రాష్ట్ర ప్రత్యేక పోలీసు దళం పాల్గొన్నది.

గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్సై చక్రపాణి

ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సత్యనారాయణ

మహదేవపూర్ (మల్హార్), అక్టోబర్ 7: మల్హార్ మండలం తాడిచెర్ల గ్రామానికి చెందిన పోలోజు సత్యనారాయణను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్, ఫోరం నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

అదుపు తప్పిన ఆర్టీసీ బస్సు

వెంకటాపురం(నూగూరు), అక్టోబర్ 7 : ఆర్టీసీ బస్సు అదుపు తప్పిన సంఘటన మండల కేంద్రంలోని వేపచెట్టు సెంటర్లో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిసిన వివరాల ప్రకారం.. భద్రాచలం డిపోకు చెందిన ఆరీసీ బస్సు సుమారు 50మంది ప్రయాణికులతో వెంకటాపురం నుంచి భద్రాచలం వెళ్తోంది. వేపచెట్టు సెంటర్ వద్దకు చేరుకోగానే స్టీరింగ్‌లో సమస్య ఏర్పడి అదుపు తప్పింది. డ్రైవర్ సైదులు చాకచక్యంగా బస్సును అదుపు చేయడంతో రోడ్డు పక్కకు నిలిచిపోయింది. ప్రయాణికులకు ప్రమాదం తప్పడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం ప్రయాణికులందరినీ మరో బస్సులోకి ఎక్కించి పంపించారు.

మినీ స్టేడియం, ఏటీసీ స్థల సర్వే

కాటారం, అక్టోబర్ 7 : మినీ స్టేడియం, ఏటీసీ నిర్మాణానికి కేటాయించిన స్థలంలో తమ పట్టా భూములు ఉన్నాయని స్థానికులు అడ్డుపడుతుండడంతో పోలీసుల బందోబస్తు మధ్య సోమవారం సర్వే చేపట్టారు. కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ పర్యవేక్షణలో పూర్తి స్థాయిలో సర్వే చేపట్టి 43, 44 సర్వే నంబర్లలో హద్దులు నిర్ణయించారు. అయితే స్థానికులు రికార్డుల ప్రకారం తమ ఇండ్ల స్థలాలను పూర్తిస్థాయిలో చూపెట్టాలని అభ్యంతరం తెలిపారు. అనంతరం తహసీల్దార్ నాగరాజును కలిసి విన్నవించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి, సీఐ నాగార్జునరావు, ఎంపీడీవో బాబు, ఎస్సైలు అభినవ్, నరేశ్, డిప్యూటీ సర్వే ఇన్‌స్పెక్టర్ గణేశ్‌జాదవ్, సర్వేయర్ వినయ్, పంచాయతీ కార్యదర్శి షగీర్‌ఖాన్ పాల్గొన్నారు.

స్థానికులతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్

సింగరేణి మహిళలకు ఆటల పోటీలు

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 7 : సోమవారం ఫ్యామిలీ డేను పురస్కరించుకుని భూపాలపల్లి కృష్ణకాలనీ అంబేడ్కర్ మైదానం, 1000 క్వాటర్స్, రామప్ప కాలనీల్లో సింగరేణి ఆధ్వర్యంలో సేవ మహిళలకు వివిధ రకాల ఆటల పోటీలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎస్ఆర్‌పీవో శ్రవణ్ కుమార్ హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీల్లో గెలుపొందిన వారికి ఈ నెల 9న సాయంత్రం 6 గంటలకు అంబేద్కర్ స్టేడియంలో జీఎం సయ్యద్ హబీబ్ హుస్సేన్ చేతుల మీదుగా బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సేవా సెక్రటరీ జీ లక్ష్మి, సేవా సభ్యులు పాల్గొన్నారు.

ఐటీడీఏ దర్బార్‌లో గిరిజనుల వినతులు

ఏటూరునాగారం, అక్టోబర్ 7 : ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గిరిజన దర్బార్‌లో వివిధ ప్రాంతాలకు చెందిన గిరిజనులు పాల్గొని తమ వినతులను పీవో చిత్రామిశ్రాకు అందజేశారు. మంగపేట మండలం వాడగూడెం గ్రామానికి చెందిన విద్యార్థి చింత రేష్మ తనకు ఆర్థికసాయం అందించాలని విన్నవించింది. అలాగే, తాడ్వాయి మండలం మేడారం గ్రామానికి చెందిన భూక్యా పూర్ణచందర్ పోడు భూమికి హక్కు పత్రాలు ఇవ్వాలని కోరారు. ఆకులవారి ఘనపూర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో ప్రహరీ మరమ్మతులు చేపట్టాలని, ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కార్యకర్త పోస్టును భర్తీ చేయాలని గంపల శివకుమార్ కోరారు. తాడ్వాయి మండలం బయ్యక్కపేటలో జాతర నిర్వహణ బిల్లులు చెల్లించాలని చందా రఘుపతిరావు కోరారు. గూడూరు మండల కేంద్రంలో కోడి చెరువు శిఖంను ఆక్రమణదారులతో పాటు వారికి సహకరించిన వారిపై చర్యలు తీసుకోవాలని బానోత్ చందు కోరారు. తన సీఆర్‌టీ రెన్యూవల్ చేయాలని నెల్లికుదురు మండలం వావిలాల గ్రామానికి చెందిన రాధాకృష్ణ కోరారు. కార్యక్రమంలో ఎస్‌వో రాజ్‌కుమార్, జీసీసీ డీఎం ప్రతాప్‌రెడ్డి, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాల కోసం ఏఎన్ఎంల ధర్నా

తమకు ఎనిమిది నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్‌లో పనిచేస్తున్న ఏఎన్ఎంలు సోమవారం ఐటీడీఏ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ మాట్లాడుతూ 60 మంది ఏఎన్ఎంలు ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్నారని, వీరంతా ఎనిమిది నెలలుగా వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాగా, ధర్నా చేస్తున్న వారి వద్దకు డీటీడీవో పోచం వచ్చి మాట్లాడి, ఆందోళన విరమింపజేశారు. అనంతరం ఐటీడీఏ పీవో చిత్రామిశ్రాకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి దావూద్, దేవేందర్, ఏఎన్ఎంలు స్వరూప, రాజమణి, శాంతకుమారి, జ్యోతి, స్రవంతి, సుమలత, పల్లవి, ఈశ్వరీ, కల్పన, సరస్వతి, సుధారాణి, విజయకుమారి, గంగ, వినోద, శ్రీలేఖ, నాగలక్ష్మి పాల్గొన్నారు.

పీవో చిత్రా మిశ్రాకు వినతిపత్రం ఇస్తున్న ఏఎన్ఎంలు

గ్రామాల్లో వైద్య శిబిరాలు

వెంకటాపురం(నూగూరు), అక్టోబర్ 7 : మండలంలోని వాడగూడెం, చొక్కాల, తిప్పాపురం, వీరభద్రాపురం, అలుబాక గ్రామాల్లో సోమవారం వైద్యాధికారి స్నేహ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలను నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రజలకు వైద్య పరీక్షలు చేసి, మందులను అందించారు. అనంతరం పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు అశీష్, వినయ్, సోహెల్, సిబ్బంది జ్యోతి, మనోహర్, రామకృష్ణ పాల్గొన్నారు.

ఇబ్రహీంపల్లిలో..

కాటారం : మండలంలోని ఇబ్రహీంపల్లిలో పీహెచ్‌సీ ఆధ్వర్యం వైద్య శిబిరం నిర్వహించారు. ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. జ్వర, రక్తహీనత పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. గ్రామంలో డ్రైడే కార్యక్రమాలు నిర్వహించారు. ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ గీత, హెల్త్ అసిస్టెంట్ సమ్మయ్య, ఏఎన్ఎంలు సరళ, శారద, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

'మోహన్‌రెడ్డి మరణం తీరని లోటు'

గోవిందరావుపేట, అక్టోబర్ 7 : బద్దం మోహన్‌రెడ్డి మరణం పార్టీకి తీరని లోటని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం మండలకేంద్రంలో గొంది రాజేశ్ అధ్యక్షతన సంతాప సభ నిర్వహించారు. మోహన్‌రెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. జిల్లా కారదర్శి తుమ్మల వెంకట్‌రెడ్డి, నాయకులు సాంబశివ, చిట్టిబాబు, ఆదిరెడ్డి, మల్లారెడ్డి, కృష్ణారావు, లింగారెడ్డి, రాజు, మురళి, పురుషోత్తంరెడ్డి, పోశాలు, ధర్మారెడ్డి, సూర్యనారాయణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జీఎం సయ్యద్ హబీబ్ హుస్సేన్

విద్యార్థులను ఆదర్శంగా తీర్చిదిద్దాలి

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 7 : అడల్ట్ లీడర్స్ విద్యార్థులను ఆదర్శంగా తీర్చిదిద్దాలని సింగరేణి భూపాలపల్లి జీఎం సయ్యద్ హబీబ్ హుస్సేన్ అన్నారు. సోమవారం సింగరేణి పాఠశాలలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2024-25 సంవత్సరానికి అడల్ట్ లీడర్స్ మీట్ నిర్వహించగా జీఎం హాజరై మాటాడారు. అడల్ట్ లీడర్స్ అందరూ వారి వారి గ్రూల్లో నైపుణ్యం సాధించి విద్యార్థులను ఆదర్శంగా తీర్చిదిద్దాలన్నారు. కార్యక్రమానికి సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని ఏరియాల నుంచి 52 మంది రోవర్ స్కౌట్ లీడర్లు, స్కౌట్ మాస్టర్స్, రేంజర్ టీమ్ లీడర్లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఆర్గనైజింగ్ కమిషనర్ వీవెంకటస్వామి, డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ కమిషనర్ కే భాస్కర్, రాష్ట్ర అసిస్టెంట్ ఆర్గనైజింగ్ కమిషనర్ పీ సాయి నిరంజన్, భూపాలపల్లి ఏరియా రోవర్ స్కౌట్ లీడర్ డీ సంజీవరావు. ఎస్ఆర్‌పీవో పీ శ్రవణ్ కుమార్, డీవైపీఎం కే క్రాంతికుమార్ పాల్గొన్నారు.

కోటగుళ్లకు నూనె క్యాన్ల వితరణ

గణపురం, అక్టోబర్ 7 మండలకేంద్రంలోని కోటగుళ్ల దేవాలయానికి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ బుర్ర రమేశ్‌గౌడ్ సునీత దంపతులు రూ.6 వేల విలువైన నూనె క్యాన్లను అందజేశారు. సోమవారం స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. వారికి ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

స్కంద మాత అలంకరణలో అమ్మవారు

కాళేశ్వరం/ మహదేవపూర్/ గణపురం, అక్టోబర్ 7 : దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పార్వతి, మహా సరస్వతి అమ్మవారి ఆలయంలో సోమవారం అమ్మవార్లు స్కంద మాత అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం, సాయంత్రం అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. నేడు కాత్యాయని మాత అలంకారం చేయన్నుట్లు ఆలయ అర్చకుడు శ్యాం శర్మ తెలిపారు. అలాగే, మహదేవపూర్ మండలకేంద్రంలోని గర్భ గౌరీ ఆలయంతో అమ్మవారిని చండీ రూపంలో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు మోటం వెంకటేశ్వర్లు, నర్సింహ స్వామి, మెరుగు లక్ష్మణ్ పాల్గొన్నారు. అలాగే, గణపురం మండలం చెల్పూర్‌లో దుర్గామాత ఐదోరోజు శ్రీలలితా త్రిపుర సుందరీదేవి అలంకరణలో భక్తులకు దర్శన మిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఇష్టమైన నైవేద్యాలతో భక్తులు పూజలు చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య గ్రామ శాఖ అధ్యక్షుడు రేణుకుంట్ల సత్యనారాయణ, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకుడు అయితు రమేశ్, ఉత్సవ కమిటీ నాయకులు అడ్డగూడి రాజేందర్, దుగ్గిశెట్టి పున్నం చందర్, పాత రవి, రేణుకుంట్ల ప్రవీణ్, రేణుకుంట్ల ప్రశాంత్, అల్లాడి దిలీప్, తోడుపునూరి సాయి కృష్ణ, దేవునూరి అఖిల్, కాళ్ల శివ, కాసం హరీశ్ పాల్గొన్నారు.

స్కందమాత అలంకరణలో పార్వతీ అమ్మవారు

మండపాల వద్ద అన్నదానాలు

ములుగురూరల్/ఏటూరునాగారం/ వెంకటాపూర్ : ములుగు జిల్లాలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత మండపాల వద్ద అన్నదానాలు చేశారు. ములుగులో మాజీ ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్‌యాదవ్ తమ కుమారుడు జశ్వంత్ పుట్టిన రోజు సందర్భంగా అన్నదానం చేసినట్లు తెలిపారు. అలాగే, ఏటూరునాగారంలోని రామాలయం, శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయ నిర్మాణ స్థలంలో స్టార్ యూత్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. అమ్మవారిని లలితా దేవీగా అలంకరించారు. కార్యక్రమంలో సీఐ శ్రీనివాస్ దంపతులు పాల్గొని పూజలు చేసి, అన్నదానం ప్రారంభించారు. ఐటీడీఏ ఎస్‌వో రాజ్‌కుమార్, నిర్వాహకులు పున్నం కిరణ్‌కుమార్, చెల్పూరి రామనాథం, వెలకుర్తి లక్ష్మణాచారి, ముక్కెర భిక్షపతి, మడిగల నరేశ్, పాలకుర్తి ప్రవీణ్, ముక్కెర నరేశ్, గంజిరమేశ్, పున్నెం కిరణ్, కోటి, మహేశ్, అక్షిత్, సాయి, అలువాల శ్రీనివాస్ పాల్గొన్నారు. వెంకటాపూర్ మండలం పాలంపేటలోని ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో మండపం వద్ద ఆలయ కమిటీ చైర్మన్ కొంక జనార్దన్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. అమ్మవారు చండీమాత రూపంలో దర్శనమివ్వగా వేదపండితుడు పురుషోత్తమాచార్యులు పూజలు చేశారు. మోత్కూరి శ్రీనివాస్, మార్క రాజు పాల్గొన్నారు.

ములుగు రూరల్ : అన్నదానం చేస్తున్న మాజీ ఎంపీపీ శ్రీదేవీ సుధీర్

ఏటూరునాగారం : హోమంలో పాల్గొన్న సీఐ శ్రీనివాస్ దంపతులు

ములుగు ప్రజావాణిలో 26 దరఖాస్తులు

ములుగురూరల్, అక్టోబర్ 7 : ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమవేశం మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి కలెక్టర్ టీఎస్. దివాకర 26 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 13 భూ సమస్యలతో పాటు 2 ఉపాధి హామీ, 3 రుణ మంజూరు కోసం, 8 ఇతర సమస్యలపై ప్రజలు వినతులు అందించారని తెలిపారు. ఆయా శాఖల అధికారులు వాటిని వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సీహెచ్ మహేందర్‌జీ, సంపత్‌రావు, ఆయా శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్